ఉత్పలమాల:

ఈశుని మ్రొక్కి గొల్చెదను నేను మదిన్ సతతంబు ప్రేమతో
ఆశలువేగమే తరగగాను మరెంతయొ వేడుచున్ సదా
శ్రీశసఖున్ త్రిశూలధరు శ్రీకరుడౌ వరదున్ జగత్ప్రభున్
ఆశువుగన్ కవిత్వరచనాకళయందు యపూర్వ సిద్ధికై

చంపకమాల:

మనమున చాల నమ్మితిని మాత భవానిని శంభు రాణినిన్
కనకన నెంతొ ముచ్చటగ కన్పడుదేవిని నద్రి కన్యకన్
గణపతి కార్తి కేయులనుఁ గన్న శివానిని దివ్య మూర్తినిన్
కనకపు వస్త్ర ధారిణి జగాన సమానము లేని పార్వతిన్

మత్తేభవిక్రీడితం:-

గణరాజేశ్వరునమ్మితిన్ సతతమున్ గావింతు నేపూజలన్
సనకాదిప్రముఖార్చితున్ నిరతమున్ సాధింతు నాభక్తితో
మనసారంగగజాస్యునిన్ ముదముతో మాకెల్ల సంరక్షని
మ్మనిప్రార్థింతును గాదె భూసురవరమౌనీంద్ర బృందవంద్యున్

శార్దూలవిక్రీడితం :-

శ్రీవల్లీరమణున్ కుమారసుముఖున్ చింతించెదన్ సర్వదా
దేవేంద్రాదిసురాగ్రగణ్యులసహా ఋష్యాదివంద్యున్ మహా

గర్వాగ్రేసరులైన తారకుని, సింహాస్యాదిపద్మాసురాం
ధధ్వాంతాంతునినామదిన్ సతతముత్సాహంబుగాఁదల్తునే

<u>మత్తకోకిల:</u>

కృష్ణదేవుని దల్చినంతనె కష్టకాలము పోయెరా
విష్ణురూపుని సర్వవేళల విశ్వసించుచు నుండరా
తృష్ణమున్గుచు నెళ్ళవేళల తల్లడిల్లక యుండరా
వృష్ణివంశజు నోటపల్కిన వాక్కుసత్యము నమ్మరా